

www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 9 డిసెంబర్ 2023





అదాని కృష్ణపట్నం పోర్టుచే నీటి సరఫరా

ప్రజాశక్తి-ముత్తుకూరు: అదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలంలోని పలు గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగింది. గత మూడు రోజులపాటు నీటి సరఫరాను కొనసాగించారు. మీ చాంగ్ తుఫాన్ కారణంగా ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనడంతో ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఈఓ జిజి రావు సూచనల మేరకు వాటర్ డిపార్ట్మెంట్ తమ ట్యాంకర్ల ద్వారా కృష్ణపట్నం, గోపాలపురం, కావలి దళితవాడ, వల్లూరు ముత్తుకూరు ఫిషరీస్ కాలేజ్ తోపాటు ముత్తుకూరు పరిసర ప్రాంతాల్లో నీటిని సరఫరా చేయడం జరిగింది. అదాని కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుందని సీఈఓ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వాటర్ డిపార్ట్మెంట్ మేనేజర్ రేవు శివయ్య, వాటర్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


నీటి ట్యాంకర్

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో

సహాయక చర్యలు సత్వరమే చేపట్టాలి

-సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్


వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి–నెల్లూరు
జిల్లాలోని మిచౌంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా అధికార యంత్రాంగం పర్యటించి సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ కలెక్టరేట్‌లోని జిల్లా ఉన్నతాధికారులను కలిసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను, నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. విద్యుత్తు, తాగునీటి సరఫరా సమస్య పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. తుఫాన్ కారణంగా రహదారులన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మిచౌంగ్ తుఫాన్ జిల్లాలో బీభత్సం నిర్వహిం చింద న్నారు. పలు ప్రాంతాలు జలమయం అయ్యాయని, పలు చెరువులు దెబ్బతిన్నాయని, తుఫాన్ కారణంగా వీచిన ఈదురు గాలులకు విద్యుత్తు స్తంభాలు, చెట్లు నెలకొరిగాయన్నారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో తాగేందుకు నీరు లేక జనజీవనం స్తంభించి పోయిందన్నారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం కారణంగా సెల్‌ఫోన్లు పనిచేయక పోవడంతో వరద నీటిలో చిక్కుకున్న వారు తమను కాపాడాలని ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇచ్చేందుకు సైతం అవకాశం లేక పోయిందన్నారు. నగరం, రూరల్, వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు, ముత్తు కూరు, టిపి గూడూరు, కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, విడవలూరు, కొడవలూరు, ఇందుకూరుపేట, కావలి, అల్లూరు, బోగోలు, కొండా పురం, మర్రిపాడు, సంగం, ఉదయగిరి, వింజమూరు, దుత్త లూరు, కలిగిరి, జలదంకి, కందు కూరు, లింగసముద్రం, ఉలవ పాడు, వలేటివారి పాళెం, గుడ్లూరు తదితర మండలాలపై ఈ తుపాన్ ప్రభావం తీవ్ర ప్రభావం చూపిం దన్నారు. జిల్లాలో దాదాపుగా 34 మండలాలపై ప్రభావం చూపిందన్నారు. నగర నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వరపురం ప్రాంతంలోని భగత్‌సింగ్, గాంధీగిరిజన కాలనీ, రూరల్ నియోజకవర్గ పరిధిలోని చంద్రబాబునగర్, మన్సూర్‌నగర్, మనుమసిద్ధి నగర్, మాగుంట లే అవుట్, గుర్రాలమడుగు సంఘం, డ్రైవర్స్ కాలనీ, వైఎస్ఆర్ నగర్, శ్రామిక నగర్, ఆర్‌టిసి కాలనీ, ట్రంకురోడ్డు, రామలింగాపురం అండర్ బ్రిడ్జి, ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలోని అండర్ బ్రిడ్జి, కెవిఆర్ పెట్రోల్ బంకు, లీలామహల్ రోడ్డు తదితర ప్రాంతాలన్నీ పూర్తిగా జలమయం అయ్యాయన్నారు. పొదలకూరు, రాపూరు, కలువాయి, చేజర్ల, సైదాపురం, మనుబోలు తదితర ప్రాంతాల్లో నిమ్మతోటలు నెలకొరి గాయన్నారు. బొప్పాయి, మొక్కజొన్న, సపోట, పొగాకు, మినుము, మిర్చి , అరటి, ఆకుకూరలు, తమలపాకు తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలోని 500 వరకు చేపలగుంటలు ధ్వంసం అయ్యా యన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నారుమళ్లు దెబ్బతిన్న రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయాలని, ఎకరాకు రూ.50 వేలు నష్ట పరిహారం అందజేయా లన్నారు. నష్టాన్ని అంచనా వేసి నిమ్మతోటలను ఆదుకోవాలన్నారు. పూర్తి స్థాయిలో ఇళ్లు దెబ్బతిన్న వారికి రూ. 25 వేలు, పాక్షికంగా దెబ్బతిన్న వారికి రూ.10 వేలు, ఇళ్లలో నీరు నిలిచిన వారికి రూ.5 వేలు చొప్పున నష్టపరిహారం అందజే యాలన్నారు. అదే విధంగా దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని, విద్యుత్ సరఫరాను, తాగునీటి సరఫరాను సత్వరమే చర్యలు తీసుకోవా లన్నారు. తుపాన్ వచ్చిన ప్రతి సారీ ముంపు నకు గురౌతున్న ప్రాంతాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వరద నీరు బయటకు వెళ్లే విధంగా అవుట్‌లెట్స్ ఏర్పాటు చేయాలని, అందుకు తగిన విధంగా ప్రణా ళికలు రూపొం దించా లన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, జొన్నల గడ్డ వెంకమరాజు, ఎం. మోహన్‌రావు, తుళ్లూరు గోపాల్, పి.శ్రీరాములు, అజీజ్ తది తరులు పాల్గొన్నారు.

సమ్మె వాయిదా

ప్రజాశక్తి-కందుకూరు: డిసెంబర్ 8వ తేదీ జరగాల్సిన అంగన్ వాడీల సమ్మె వాయిదా పడిన విషయం తెలిసిందేనని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు తెలిపారు. డిసెంబర్ 11వ తేదీన ఐసిడిఎస్ మంత్రితో మన సమస్యలపై చర్చలు జరుగుతాయి. చర్చలు విజయవంతమైతే మంచిది. కాకపోతే డిసెంబర్ 12వ తేదీన సమ్మెకు సిద్ధం కావాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ, సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు ఇచ్చింది. కందుకూరు నియోజకవర్గంలో రెండు ప్రాజెక్టులు ఉన్నాయి. కందుకూరు, ఉలవపాడు ప్రాజెక్టులలో 12వ తేదీ నుండి నిరవధికంగా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన చేపట్టాలన్నారు. ఆందోళనలో ప్రతిరోజు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 12వ తేదీన పూర్తిగా సెంటర్లు మూసివేయాలి, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయాలి. ఇందులో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి. సెక్టార్ లీడర్లు తన పరిధిలోని టీచర్లకు ఆయాలకు ఈ సమాచారం అందించి వారిని సమ్మెలో భాగస్వాములు అయ్యే ఏర్పాటు చేయాలని కోరారు.

పంటలను పరిశీలించిన జిల్లా బృందం

ప్రజాశక్తి-పొదలకూరు: మండలం లోని తాటిపర్తి, మహ్మదాపురం, విరువూరు గ్రామాల్లో తుపాన్ ధాటికి నేలకొరిగిన వరి పంటలను జిల్లా వనరుల కేంద్రం అగ్రికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ జె.శివనారాయణ శుక్రవారం పరిశీలించారు.



ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. తుపాన్ ధాటికి నేలకొరిగిన వరి పంటలను తిరిగి సాధారణ స్థాయికి తీసుకొని రావడం కోసం చేపట్టాల్సిన వనరుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. నారుమళ్లకు కుళ్లు తెగులు సోకకుండా వాడాల్సిన రసాయనాల గురించి, వరినాట్లకు సాంప్రదాయ పద్ధతిలో కాకుండా డ్రమ్ సీడర్ తో గానీ, వరినాట్ల యంత్రాలతో గానీ నాటుకోవాలని సూచించారు. అవి అందుబాటులో లేనప్పుడు వెదజల్లే పద్ధతిలో వరిసాగు చేపట్టాలన్నారు. తద్వారా పంట 15 రోజుల ముందే చేతికొస్తుందన్నారు. సాంప్రదాయ ఎరువులైన యూరియా, డిఏపి ల స్థానంలో నానో యూరియా, నానో డిఏపి లను ఉపయోగించి తక్కువ ఖర్చుతో పంటలుసాగు చేసుకునే విధానం గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఏడి మధురిమ, కషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయ కుమార్ నాయక్, మండల వ్యవసాయ శాఖాధికారి ఏ వాసు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది మౌనిక, భారతి, వెంకటేష్, మూడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు
మిచౌంగ్ తుపాను కారణంగా నష్టపోయిన జిల్లా రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం నగరంలోని ఏపి రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలోఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ తుపాను కారణంగా ప్రజలు ,రైతాంగం అనేక విధాలుగా నష్టపోయిందన్నారు. ప్రధానంగా వరినారుమళ్లు పూర్తిగా నీట మునిగిపోయాయన్నారు. మెట్ట ప్రాంతంలోని పొగాకు, మిర్చి, బొప్పాయి, అరటి,మొక్కజొన్న పంటలకు భారీ స్థాయిలో నష్టం చేకూరిందన్నారు.జిల్లా ప్రభుత్వ యంత్రాంగం వెంటనే ఈ సమస్యపై స్పందించి ఎన్యూమరేషన్ నిర్వహించి రైతులకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లాలోని 19 మండలాల్లో రైతులు నష్టపోయారన్నారు. తుఫాను కారణంగా నారుమళ్లు దెబ్బతిన్న రైతులందరికీ విత్తనాలు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలన్నారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు మాట్లాడుతూ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతాంగం తిరిగి వ్యవసాయ పనులు ప్రారంభించుకొనేందుకు ప్రభుత్వం ఇన్‌పట్ సబ్సీడీని సక్రమంగా అమలు చేయాలన్నారు. తుపాన్ కారణంగా వర్షాలు కురిసి పెన్నా నదికీ చేరుకుంటున్న నీటిని కావలి పంట కాలువలకు


మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలెవెంగయ్య

మళ్ళించేందుకు చర్యలు తీసుకోకుండా సముద్రానికి వదిలివేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి పెన్నా నదికీ చేరుకుంటున్న నీటిని కావలి కాలువకు మళ్ళించి రైతులను ఆదుకోవాలన్నారు. వరద నీటిని వృదా చేయకుండా జిల్లా రైతాంగానికి నీటి పంపకాన్ని సరిగా నిర్వహించాలన్నారు. ఎపి రైతు సంఘం ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన తుఫాన్ కారణంగా జిల్లాకు చెందిన వేలాధి ఎకరాల్లో వరినారు దెబ్బతిన్నదన్నారు. మెట్ట ప్రాంతంలోని వ్యాపార పంటలకు సైతం నష్టం చేకూరిందన్నారు. . నామమాత్రంగా లెక్కలు చూపి రైతులను నష్టపరచరాదన్నారు. పెన్నా నది నుంచి వరదనీటిని వృథాగా సముద్రానికి వదిలివేయడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఐఏబి సమావేశాన్ని నిర్వహించి డెల్టా, నాన్‌డెల్టా ప్రాంతాలకు చెందిన భూముల్లో రైతులు పంట సాగుబడి చేసుకొనేందుకు నీటి పంపకం చేయాలన్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఏపీలో భారీ కుంభకోణం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: ఏపీలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ముఖ్య నగరాల్లో రూ.వేలకోట్ల వైఎస్ టీడీఆర్ స్కాం జరిగిందని రూ.45వేల కోట్ల నుంచి రూ.50 వేల కోట్ల కుంభకోణం ఉంటుందని టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క తిరుపతిలోనే రూ.4052.5 కోట్ల అవినీతి జరిగిందని భూమా కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు భూమా అవినయ్ రెడ్డి సూత్రధారులన్నారు.తిరుపతిలో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లని మంజూరు చేశారని 2,85,406 స్క్వార్ ఫీట్ స్థలాలని సేకరించారన్నారు. స్థలాల విలువ నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుందన్నారు. వ్యవసాయ భూములనీ కమర్షియల్ గా చూపుడంతోపాటు డీకేటీ పట్టాలు, దొంగ జీపీలతో దోచుకున్నారన్నారు.ఒక్క టీడీఆర్ బాండ్ కి ఈసీలు లేవని.,ఈసీలు తీస్తే బండారమంతా బయటపడుతుందన్నారు. శ్రీవారి నిజరూప దర్శనం రోజు తండ్రీ కొడుకులు కోనేటిలో మునిగి, కుంభకోణం జరగలేదని ప్రమాణం చేయగలరా? అని ఆయన సవాల్ విసిరారు.టీడీపీ ఎన్నిసార్లు ఆర్టీఏ కింద సమాచారం కోరినా ఇవ్వలేదన్నారు .మీరు సమాచారం ఇవ్వకున్నా... నేను తెచ్చుకోగల నన్నారుప్రభుత్వం ఆదుకో వాలన్నారు.


పత్రాలు చూపుతున్న ఆనం

విలువలతో కూడిన జర్నలిజం అవసరం

ప్రజాశక్తి-నెల్లూరు
విలువలతో కూడిన జర్నలిజం సమాజానికి ఎంతో అవసరమని రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ కొమ్మి నేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గహంలో నిర్వహించిన పాత్రి కేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని పత్రికలు పనిగట్టుకుని అవాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళు న్నాయని, ఈ ధోరణి మారాలని సూచించారు. పోలవరం జలాశయం గోడకు బీటలు వారాయని ఒక దినపత్రిక ప్రచురించిన కథనంపై ఆయన స్పందించారు. కొన్ని పత్రికలు ప్రభుత్వంపై పగ, ప్రతీకారంతో కూడిన వార్తలు రాయడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం సమాజానికి మంచిది కాదన్నారు. రాష్ట్రంపై పగ పట్టినట్టు కొన్ని పత్రికలు వార్తలు రాయడం ప్రధాన అజెండాగా పెట్టుకున్నాయని, ఈ తరహా విధానాలు మంచివి కావని, . ప్రజలందరూ కూడా వాస్తవాలను గమనిస్తున్నారని,

లాయర్ల అందోళన


ప్రజాశక్తి-కందుకూరు: న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గత సోమవారం నుంచి శుక్రవారం వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలులోనికి తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టమును రద్దు చేయాలని కోరుతూ కోర్టు విధులను బహిష్కరించడమైనది. ప్రజా వ్యతిరేక చట్టం ను నిరసిస్తూ న్యాయస్థానాల ముఖద్వారం వద్ద కందుకూరు న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు యం. మల్లికార్జునరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం వలన సామాన్య ప్రజానీకం తమ భూములను, ఆస్తులను కోల్పోతారని చెప్పారు. అంతేకాక ప్రజల ఆస్థులకు సంబంధించి వివాదములు ఏర్పడినచో న్యాయస్థానంలనందు కేసులు దాఖలు చేసుకొని పరిష్కారం చేసుకొనే అధికారంను తొలగించి రెవెన్యూ అధికారులకు మాత్రమే అవకాశం కల్పించుట వలన ప్రజల యొక్క వ్యక్తి గత ఆస్థులకు సంబంధించి భద్రత లేకుండా, భూ కబ్జా దారులకు అవకాశం కలిగుతుంది. సదరు చట్టం రాజ్యంగ విరుద్ధమై, సహజ న్యాయ సూత్రములకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ చీకటి చట్టమును తీసుకొనిరావడం చాలా దుర్మార్గమని న్యాయవాద సంఘ అధ్యక్షుడు మల్లిఖార్జునరావు తెలిపారు. సదరు ప్రజా వ్యతిరేక చీకటి చట్టంను గురించి ప్రజలలోకి విస్తతంగా తీసుకొనిపోవలనే ఉద్దేశ్యంతో న్యాయవాద సంఘం కర పత్రంను కూడా విడుదల చేశారు. సదరు ప్రజావ్యతిరేక చట్టంను ప్రజానికం లోనికి తీసుకొని వెళ్ళుటకు ఒక జాయింట్ యాక్షన్ కమిటీనీ కూడా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘ జనరల్ సెక్రటరీ యస్. పవన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు బి.క్రిష్టయ్య చౌదరి, కె.వి. లక్ష్మీ నారాయణ, బి.వి. మురళీ క్రిష్ణ, పెట్లూరి మురళి, యస్.శ్రీనివాసులునాయడు, బి. వెంకటేశ్వర్లు, సి.హెచ్. హరిక్రిష్ణ, టి తిరుమలరావు, పి.సంపత్ కుమార్, బొందు రోశయ్య, వి. శ్రీధర్ నాయుడు ,బి వంకటేశ్వర్లు,టి తిరుమల రావు, కె మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న న్యావాదులు

జగనన్న కాలనీలో గృహప్రవేశం

ప్రజాశక్తి-లింగసముద్రం : యర్రారెడ్డిపాలెం గ్రామ పంచాయతీలోని జగనన్న కాలనీలో గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శుక్రవారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న తిరుమలశెట్టి నాగలక్ష్మి గృహప్రవేశం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓశేషుబాబు మాట్లాడుతూ మండలంలో జగనన్న కాలనీలో మొదటి గృహప్రవేశం యర్రారెడ్డిపాలెంలో జరిగిందని,గ్రామ సర్పంచ్ డబ్బుగొట్టు మల్లిఖార్జున లబ్ధిదారులకు అవగాహన కల్పించి వారు గృహాలు కట్టుకునేల్లా చేయడంతో పాటు పర్యవేక్షించడం వల్లనే ఇంతా త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు.ఇదే విధంగా మండలంలోని మిగిలిన గ్రామల్లో కూడా వేగవంతంగా పనులు పూర్తి చేసేల్లా లబ్ధిదారులతో మాట్లాడాలని చెప్పారు.సర్పంచ్ మల్లిఖార్జున మాట్లాడుతూ హౌసింగ్ అధికారుల సహకారంతో పనులు వేగవంతంగా పూర్తి చేయడం జరిగిందని,అధికారుల నుండి సహకారం ఉండటంతో జగనన్న కాలనీలో పనులు త్వరితగితిన జరుగుతున్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,హౌసింగ్ ఏఈ వెంకటేష్,పంచాయితీ కార్యదర్శి షేక్ గౌస్,ఇంజినీరింగ్ అసిస్టెంట్ స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.



సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యం

ప్రజాశక్తి-నెల్లూరు: విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించి ప్రతి శుక్రవారం నిర్వహించే "సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే) నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్‌పి కార్యాలయంలో సిబ్బంది గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది ఉద్దేశించి మాట్లాడుతూ విధినిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరికలు చేశారు. మీ నిర్లక్ష్యం కారణంగా మీతో పాటు మీ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతారు. తద్వారా ప్రమోషన్స్, ఇంక్రిమెంట్స్ నష్టపోతారన్నారు. ముందుగా పోలీసు సిబ్బంది సమస్యలను సమగ్రంగా విని, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

దెబ్బతిన్న మిరప సాగు

ప్రజాశక్తి-గుడ్లూరు: తుపాను ప్రభావం వలన మండలంలో సాగు చేస్తున్న మిరప పంట పూర్తిగా దెబ్బ తినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో కొందరు రైతులు దెబ్బతిన్న మిరప పైరు మళ్ళీ నూతనంగా మిరప సాగు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దెబ్బతిన్న మిరప నారుకి నష్టపరిహారం చెల్లించాలని పలువురు పేద రైతులు కోరుతున్నారు. మండలంలో సుమారు 2000 ఎకరాలలో మిరప నారు సాగు చేయగా సుమారు 1200 ఎకరాల్లో మిరప నారు ధ్వంసమైనట్లు రైతులు తెలిపారు. మండలంలోని గుడ్లూరు, గళ్ళపాలెం, బసిరెడ్డి పాలెం గ్రామాలలో మిరప నారు ఎక్కువ గా దెబ్బతిన్నట్టు మిరప సాగు రైతులు తెలిపారు. కొన్ని పొలాల్లో గాలి వాన దాటికి మొక్కలు మొత్తం నేలకు వంగిపోవటంతో రైతులు పునరుద్ధరణ పనులో పడ్డారు. కొందరు రైతులు వరిసాగు చేపట్టాలని మొగ్గ చూపుతున్నట్లు రైతులు తెలిపారు.

బీమాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లూరు: పోస్టల్ శాఖ వారు నూతనంగా ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పథకాన్ని అందరూ సద్వనియోగం చేసుకోవాలని ఏఎస్ పి మధుసూదన్ రావు అన్నారు. గుడ్లూరు బస్టాండు సెంటర్లో ఏర్పాటుచేసిన పోస్టల్ బీమా పథకం గురించి అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల లోపు వారందరూ 520 రూపాయలు చెల్లించి బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రమాదంలో అంగ వికలైన ఆసుపత్రి పాలైన పదివేల రూపాయలు నగదు చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల రూపాయలు కుటుంబానికి చెల్లిస్తామని చెప్పారు. వైద్య రంగంలో వైద్య పరీక్షల కోసం పదివేల రూపాయలు నగదు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌పి ఎం సతీష్, ఎంఒ వెంకటేశ్వర్లు, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు

ఎంఎల్‌సి రఘురాజుకి సత్కారం

ప్రజాశక్తి-ఉలవపాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాలని సంకల్పంతో శుక్రవారం నాడు విజయనగరం జిల్లా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శంగవరపుకోట నుండి విశాఖపట్నం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సుల కోసం పాదయాత్ర చేస్తూ ఉలవపాడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనమండలి సభ్యులు తూమాటిమాధవరావు, వైఎస్ఆర్సిపి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కేశవరపు జాలి రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాలసింగారెడ్డి, కందుకూరు నియోజకవర్గం నాయకులు గ్యాస్ కొండయ్య తదితరులు ఆయన్ని స్వాగతించారు. స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో రఘురాజు కు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజల్, ఎంపీటీసీలు మాధవరావు, వెంకటరమణ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.


సన్మానిస్తున్న నాయకులు

కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కలువాయి: మండల కేంద్రమైన స్థానిక జెడ్‌పి హైస్కూల్ లో ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం మండలంలోని 15 గ్రామ సచివాలయాలకు 15 కిట్లను పంచారు. ఈ కిట్ల ను జెడ్‌పిటిసి అనీల్ కుమార్ రెడ్డి గ్రామ సచివాలయాల సిబ్బంది కి అందజేశారు. 19 క్రీడలకు సంబంధించిన కిట్ల ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీడీఓ గోవర్ధన్ తెలిపారు.ఈ సందర్భంగా జెడ్‌పిటిసి అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...క్రీడలు దేహ దారుడ్యానికి ఎంత గానో ఉపయోగ పడుతుందని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సిఎం జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ను ప్రవేశ పెట్టారని చెప్పారు. కార్యక్రమం ఇఒపిఆర్‌డి నారాయణ, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


జగనే కావాలి - జగనే రావాలి

ప్రజాశక్తి-కందుకూరు: జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో, జగనే కావాలి - జగనే రావాలి అనే నినాదంతో విజయ నగరం జిల్లా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు విజయనగరం జిల్లాలోని శంగవరపుకోట నుండి తిరుపతి వరకు పాదయాత్ర చేస్తున్నారు. ఈ పాదయాత్ర ఈనెల 8 నాటికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు మండలంకి చేరింది. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు ఇతర గ్రామ, మండల స్థాయి నాయకులు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు.


సన్మానిస్తున్న దృశ్యం

ముఖద్వారం పారంభం

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీ చక్ర బజాజ్ ఆదిత్య గ్రాండ్ రెస్టారెంట్ అధినేతలు మర్రిపూడి శ్రీనివాసులు ప్రసాద్ లు వారి తల్లిదండ్రులు మర్రిపూడి పోతురాజు, పున్నమ్మ జ్ఞాపకార్థం ముఖద్వారాన్ని సొంత నిధులతో నిర్మించారు. శుక్రవారం స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి దాతలైన మర్రిపూడి శ్రీనివాసులు, ప్రసాద్ లను ప్రత్యేకంగా అభినందించారు.



మళ్లీ జగనే సింఎం కావాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ఇచ్చిన మాట తప్పలేదు.. మడమ తిప్పలేదు కాబట్టే రాష్ట్రానికి మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సిఎంగా కావాలని వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని చింతోపు, ముంగల దొరువు పంచాయతీలోని సచివాలయాల్లో శుక్రవారం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఉప్పల శంకరయ్య గౌడ్, జగనన్న సచివాలయ కమిటీ ఇన్‌ఛార్జి తలమంచి సురేంద్రబాబులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామాల వైసీపీ నాయకులు, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు, ప్రజలు పాల్గొన్నారు.

సర్పంచులకు శిక్షణ

ప్రజాశక్తి-కలువాయి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ 1994 యాక్ట్ పై గ్రామ సచివాలయం కార్యదర్శులు, సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ గోవర్ధన్ యాక్ట్ పై పలు సూచనలు ఇచ్చారు.పంచాయతీ రాజ్ 1994 యాక్ట్ పై ఈఓపి ఆర్ డి నారాయణ గ్రామ సచివాలయం సిబ్బంది కి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గోవర్ధన్ మాట్లాడుతూ.. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం విజయ వంతం చేయాలని తెలిపారు..


నిమ్మ తోటలను పరిశీలించిన సోమిరెడ్డి

పొదలకూరు: మిచాంగ్ తుఫాన్ ధాటికి పొదలకూరు మండలంలో సుమారు 10 వేల ఎకరాల్లో నిమ్మ పంట నష్టం వాటిల్లితే మంత్రి కాకాణి కేవలం 1636 ఎకరాల్లో మాత్రమే పంట నష్టం జరిగిందంటూ తప్పుడు నివేదికలు తయారు చేశారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బిరదవోలు, పార్లపల్లి గ్రామాల్లో తుఫాన్ ధాటికి నష్టపోయిన నిమ్మ పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మంత్రి కాకాణి సొంత మండలంలో నిమ్మ పంట నష్టం పై తప్పుడు నివేదికలు తయారు చేశారంటే రైతులపై ఆయనకు ఏమాత్రం ప్రేమ వుందనే విషయం అర్ధమవుతుందన్నారు. అసలు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ అనేది వుందా అని ధ్వజమెత్తారు. మార్చి, ఏప్రిల్ నెలలో నిమ్మ పంట చేతికందే దశలో ఇలా జరగడం దురదష్టకరమన్నారు. అంతా సవ్యంగా వుండి వుంటే రైతుకు ఎకరాకు సుమారు 3 లక్షల రూపాయలు గిట్టుబాటు అయ్యేవని, కానీ తుఫాన్ దెబ్బకు పెట్టిన పెట్టుబడి కూడా పోయి రైతులు ఏడుస్తుంటే నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాల్సింది పోయి తప్పుడు నివేదికలు తయారు చేయడానికి కాకాణి కు మనసెలా వచ్చిందన్నారు. మండలంలో 10 వేల ఎకరాల పంట నష్టం జరిగితే, మీరు కేవలం 1636 ఎకరాలు మాత్రమే అని లెక్కలు చూపిస్తే మిగతా రైతులు ఏమైపోవాలని ప్రశ్నించారు. తుఫాన్ పోయి వారం అవుతున్నా ఇంకా కొన్ని గ్రామాల్లో కరెంటు సరఫరా లేదన్నారు. కనీసం తాగడానికి, వాడుకోవడానికి నీళ్లు లేక గ్రామస్థులు చందాలు వేసుకొని పక్క ఊళ్ల నుండి ట్యాంకర్ల ద్వారా నీళ్లు తెప్పించుకొని వాడుకుంటున్నారని అన్నారు. . అణుక్షణం జిల్లాలు, గ్రామాల పర్యటనలకు వెళ్లండి అంటూ ఆర్డర్స్ వేసేవారన్నారు. అది రైతులపై తెలుగుదేశం పార్టీ కు వున్న మమకారం అంటే అని గుర్తుచేశారు. కాకాణి నిమ్మ పంట నష్టం పై తప్పుడు నివేదికలు తయారు చేస్తుంటే జిల్లా కలెక్టర్ ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఇకనైనా పక్షపాతాలు విడిచి నిమ్మ పంట నష్టం పై మరోమారు కచ్చితమైన నివేదిక తయారు చేసి ప్రతి రైతును ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తలచీరు.మస్తాన్ బాబు, పార్లపల్లి గ్రామ సర్పంచ్ ప్రసన్న, బక్కయ్య నాయుడు,కోడూరు.పెంచల భాస్కర్ రెడ్డి, అక్కెం.సుధాకర్ రెడ్డి, వెంకట రెడ్డి, వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, గూడూరు. శ్రీనివాసులు ,కాకులూరు.చిన్నా కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

14,15 తేదీల్లో కలెక్టరేట్ ఎదుట వంటావార్పు

ప్రజాశక్తి-నెల్లూరు: అపరిష్కృతంగా ఉన్న ఆశా వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 14,15 తేదీల్లో రెండు రోజుల పాటు కలెక్టరేట్ ఎదుట వంటావార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, కలెక్టర్ కార్యాలయంలోని ఉన్నతాధికారికి ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన హామీల మేరకు కనీస వేతనం అందజేయాలన్నారు. పనిభారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలన్నారు. ఈ వేదింపులను అరి కట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వమే ఆశా నియామకాలను నిర్వహించాలన్నారు. ఆశాల రిటైర్మెంట్ వయస్సును 62 ఏళ్లకు పెంచాలన్నారు.



గత 18 సంవత్సరాలుగా ప్రజలకు వైద్య ఆరోగ్యసేవలందిస్తున్న ఆశాలను ప్రభుత్వం కార్మికులగా పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఆశాలకు 60 ఏళ్ల వయస్సు వచ్చే వరకు పనిచేయించుకొని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకుండా విధుల నుంచి తొలగించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు పనిచేయని ఫోన్‌లు ఇచ్చి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పడం ఎంత వరకు న్యాయమన్నారు. కోవిడ్ సమయంలో మృతి చెందిన ఒకొక్క ఆశా కుటుంబానికి ప్రభుత్వం రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియాగా అందజేయా లన్నారు. ఎఎన్‌ఎం, హెల్త్ సెక్రటరీ నియామకాల్లో ఆశాలకు వేయిటేజీని ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు ఎ.జీవ, ఎం.సుజాత, కె.సురేఖ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గం 30వ డివిజన్ మల్లయ్య గుంట గిరిజన కాలనీలో మిచాంగ్ తుపాను బాధితులకు స్థానిక సిపిఎం శాఖ ఆధ్వర్యంలో దాత "ఎక్తా యాంటీ కరప్షన్"నెల్లూరు వారి సహకారంతో 200 వందల ఆహారం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు మాట్లాడుతూ తుపాను వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇక్కడి గిరిజనులకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. తుఫాన్ కారణంగా ఈ ప్రాంతం వరద నీటితో నిండి పోయిందని, ఈ కారణం చేత ఈ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు తినేందుకు ఆహారం లేక ఆర్థికంగా బాధపడుతున్నారని ఎక్తా యాంటీ కరప్షన్ వారి దృష్టికి సిపిఎం నాయకులు తీసుకెళ్లారన్నారు. వెంటనే స్పందించిన ఎక్తా యాంటీ కరప్షన్ వారు ఈ ప్రాంత గిరిజనులకు ఆహారం అందజేసేందుకు ముందుకు వచ్చారన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు రాజేశ్వరమ్మ స్థానిక గిరిజన సంఘం నాయకులు ఆవుల చెంచయ్య, దయాకర్, బాలయ్య, పోలయ్య పాల్గొన్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : మిచాంగ్ తుపాను ప్రభావంతో డిసెంబర్ 3, 4 తేదీల్లో కురిసిన భారీ వర్షాలు, గాలులకు జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లింది. రైతాంగం, మత్స్యకారులు, చేనేత కార్మికులు, చిరు వ్యాపారులు, అన్ని సెక్షన్ల ప్రజానీకం బాధితులుగా మిగిలారు. ప్రభుత్వం స్పందించి ప్రజలను, రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు కూలి సంఘం (ఆంధ్రప్రదేశ్) డిమాండ్ చేసింది. శుక్రవారం ఈ మేరకు ఆ సంఘం జిల్లా కార్యదర్శి జి.సునీత, అధ్యక్షులు ఆర్ సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శి వివి రమణయ్యలు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

హేచరీలో కార్మికుడు హఠాన్మరణం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలోని శరత్ హేచరీలో ఓ కార్మికుడు శుక్రవారం హఠాన్మరణం చెందాడు. కేవలం హేచరీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే చనిపోయాడంటూ కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు ఆరోపిస్తున్నారు. వివరాలు ఇలా వున్నాయి. బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన దొరిశెట్టి సుధాకర్ (50) గత నాలుగు సంవత్సరాలుగా నుండి శరత్ హేచరీలో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో పని ఒత్తిడి తట్టుకోలేక సుధాకర్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో సుధాకర్‌ను హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించాల్సిన శరత్ హేచరీ యాజమాన్యం నిర్లక్ష్యం చేసింది. దాంతో సుధాకర్ ఆరోగ్యం విషమించి మృత్యు వాత పడినట్లు తోటి కార్మికులు, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సుధాకర్ పట్ల శరత్ హేచరీ యాజమాన్యం అనుసరించిన నిర్లక్ష్య వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతుడు సుధాకర్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు భౌతికకాయాన్ని తరలించేది లేదని కుటుంబ సభ్యులు భీష్మించారు. దాంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది. పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మిరప పంట పరిశీలన

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని నేకునాంపురం గ్రామంలో మినుము, శనగ, మిరప పంటలను కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనసూయ, మండల వ్యవసాయ అధికారి ఎం. 'హేమంత్ భరత్ కుమార్ రైతులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు వై ప్రభు, రైతులు పాల్గొన్నారు.

శరవేగంగా పారిశుధ్య పనులు



ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని శకునాపల్లి గ్రామంలో మిచాంగ్ తుపాను కారణంగా కురిసిన వర్షాలకు గ్రామాలలో బురద ఏర్పడి మురికి ఉన్న ప్రదేశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను శుక్రవారం సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లరెడ్డి శరవేగంగా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి కొమ్మల ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో బ్లీచింగ్, సున్నంతో పారిశుధ్య మెరుగు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలు ఎటువంటి భయాందోళన గురికాకుండా గ్రామాలలో పారిశుధ్య పనులను చేపట్టినట్లు తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

11న క్రీడా కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా కిట్లను సోమవారం పంపిణీ చేస్తున్నట్లు ఎంపిడిఒ దేవకొండ ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి, జెడిపిటిసి మోడీ రామాంజనేయులు ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు.

పేద పిల్లలకు రూ.15వేలు సాయం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వెంగళరావు నగర్ నివాసులైన బి.బాలిరెడ్డి కొడుకు కోడలు సిద్దార్థ మణికంఠ – రూపశ్రీ దంపతులకు కవల పిల్లలు (బాబు, పాప) పుట్టిన శుభ సందర్భంగా శుక్రవారం సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు రూ.15వేలను సంస్థ సభ్యులు ఎమ్ అజిత్ బాబు, ఎమ్‌విఎన్ ప్రసాద్ రావుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అజిత్ బాబు, ప్రసాద్ రావు మాట్లాడుతూ తమసంస్థ సభ్యులైన సిద్దార్థ మణికంఠ – రూపశ్రీలకు కవల పిల్లలు జన్మించడం సంతోషంగా ఉందని తెలిపారు.

ఎన్‌టిఆర్ విగ్రహం ధ్వంసం దారుణం

ప్రజాశక్తి-కావలి : బోగోలు మండలం, కోళ్ళదిన్నె పంచాయతీ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని కూల్చివేయడాన్ని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్రంగా ఖండించారు. ఓటమి భయంతో వైసిపి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని, ప్రజల గుండెల్లో కొలువైన ఎన్‌టిఆర్ స్థానాన్ని వైసిపి ప్రభుత్వం విగ్రహం కూల్చివేతతో చెరిపేయలేదని, తెలుగుజాతి గర్వించే నాయకుని విగ్రహం ధ్వంసం చేయడం మూర్ఖత్వానికి నిదర్శనమన్నారు.

బాక్సింగ్ పోటీలకు విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి-కోవూరు : విజయనగరం జిల్లా రాజీవ్ స్టేడియంలో 11,12,13 తేదీల్లో నిర్వహించనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు కోవూరులోని పడుగుపాడు రామానాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 15మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చారు.

అభివృద్ధి పనులపై ఒక్కరోజు శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని పంచాయతీల అభివృద్ధి పనులపై ఒక్కరోజు శిక్షణ తరగతులను శుక్రవారం ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ నిర్వహించారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో ఇఒపిఆర్‌డి మల్లికార్జున అధ్యక్షతన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ పరిపాలన సొంత నిధులు అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ, గ్రామపంచాయతీల అభివృద్ధి దోహదపడే అంశాలపై మండల పరిధిలోని 17 పంచాయతీల కార్యదర్శులు, సర్పంచులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సర్పంచులు కార్యదర్శులు శిక్షణ ఇచ్చిన అంశాలపై దృష్టి సారించి గ్రామ అభివృద్ధికి దోహద పడవచ్చున్నారు.

భూ సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : తిరుమలాపురం పంచాయతీలో జరిగిన భూ సర్వేపై గ్రామ రైతులకు ప్రజలకు తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి అవగాహన కల్పించారు. శుక్రవారం మండల పరిధిలోని తిరుమలాపురం సచివాలయంలో గ్రామస్తులకు రైతులకు ఆయన అవగాహన కల్పించారు. గత కొద్దిరోజులుగా జరిగిన రీ సర్వే అభ్యంతరాలు సమస్యలు తెలపాలని రైతులను ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కొల్లాబోయిన కృష్ణ మండల సర్వేయర్ రవికుమార్, వీఆర్ఓ వెంకట్, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన అవసరం

ప్రజాశక్తి కోవూరు : ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు అనేది అత్యంత విలువైనదని, దానిని దృష్టిలో పెట్టుకుని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కోవూరు తహశీల్దార్ ఎం.పద్మజ తెలిపారు. గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల విద్యార్థులకు ఓటు నమోదుపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.50వేల ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి : తన దుకాణం ముందు టైర్ మెకానిక్‌గా ఉంటూ అనారోగ్యంతో మృతి చెందిన దళిత యువకుడు శ్యామ్సన్ కుటుంబానికి ఏ సంబంధం లేని ఓ వ్యాపారి రూ.50వేల ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు. స్థానిక ఎల్.ఐ.సి. కార్యాలయం సమీపంలో ఎమ్ ఆర్ యఫ్ టైర్ డీలర్ మర్రెడ్డి చెన్నారెడ్డి దుకాణం ముందు రోడ్డు పక్కన టైర్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్న స్థానిక అరుంధతీయవాడ వాసి శ్యామ్సన్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఇద్దరు పసిబిడ్డలు ఉన్న ఆ కుటుంబానికి శుక్రవారం తన వంతుగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందించి, పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని భగవంతుని కోరారు.

పెన్షనర్లకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-కావలి: 17వ తేదీ ఉదయం 9గంటలకు జరుగనున్న "ఆలిండియా పెన్షనర్ డే"ను పురస్కరించుకుని శనివారం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌ పక్కనున్న క్రీడా మైదానంలో 'పెన్షనర్లకు ఆటల పోటీలు జరుగుతాయని 'పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమణయ్య ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకరనాయుడు ఈ ఆటల పోటీలు ప్రారంభిస్తారన్నారు.

బాధితులకు ప్రభుత్వసాయం అందించాలి



ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి కావలి రూరల్

కావలి పట్టణంలో మిచాంగ్ తుపాను భారీ వర్షాలకు నష్టపోయి ఇబ్బందులు పడుతున్న పేదలకు ప్రభుత్వం వెంటనే సాయమందించాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. వరద బాధిత కాలనీలను సిపిఎం బృందం నాలుగు రోజుల పాటు అనేక ప్రాంతాల్లో సందర్శించి పేదలు పడుతున్న ఇబ్బందులను తుపాను వల్ల కూలిపోయిన ఇళ్ల, అక్కడ పరిస్థితులను పరిశీలించి అన్ని వివరాలతో కూడిన అర్జీని శుక్రవారం ఆర్‌డిఒ శీనానాయక్ కు అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మిచాంగ్ తుపాను వల్ల భారీ వర్షాలు కురవడంతో పట్టణంలో పేదలు నివసించే అనేక కాలనీల్లో సిపిఎం బృందం నాలుగు రోజులపాటు పరిశీలించామన్నారు. అక్కడ పేదల ఇళ్లు కొన్ని కూలిపోవడం మరికొన్ని పాక్షికంగా దెబ్బతినడం ఇళ్లల్లోకి నీళ్లు రావడం వీధులన్నీ జలాశయమై ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. 10 రోజులపాటు వర్షాలు కురవడంతో జనజీవనానికి ఇబ్బంది కలిగిందని ప్రభుత్వ అధికారులు మాత్రం రెండు, మూడు పునరావాస కేంద్రాలు రెండు రోజులు పెట్టి అక్కడ ప్రజలకు భోజనం పెట్టి వారిని ఇళ్లకు పంపినట్లు, అధికారులు మునక ప్రాంతాలను పరిశీలించి పేదల నష్టాన్ని అంచనా వేయడంలో విఫలమయ్యారన్నారు. అంతేకాకుండా బాధితులకు ప్రభుత్వ సహాయం అందించి ప్రజలను ఆదుకోవడంలో అధికారులు వైఫల్యం చెందారని, పేదల గోడు అధికారులు పట్టించుకోవడం లేదని ఇది చాలా అన్యాయమన్నారు. ప్రభుత్వం తుపాను వల్ల నష్టపోయిన పేదల అందరికీ ప్రభుత్వ సహాయం అందించి ఆదుకోవాలని చెపుతుంటే అధికారులు బాధితులకు ఇప్పటికీ పూర్తి సహాయం అందించలేదని బాధితులపై అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమైందన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రజా ప్రతినిధులుగా ఉన్నవారు కూడా తుపాను వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలను పట్టించుకోని ప్రభుత్వ సహాయం అందించకపోవడం చాలా విచారకరమని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే జోక్యం చేసుకొని తుపాను వలన నష్టపోయిన పేదలను పరిశీలించి వారి నష్టాన్ని అంచనా వేసి సహాయం అందజేయాలని కోరారు. ప్రతి కూలిపోయిన ఇంటికి రూ.25వేలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి రూ.10వేలు, ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు, బట్టలు, ఇచ్చి బాధితులను ఆదుకోవాలని అధికారులను సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. బాధితులకు పూర్తిగా సహాయం అందించకపోతే బాధితులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, భోగిశెట్టి కిష్టయ్య, కె.చెన్నయ్య, నాయకులు పాల్గొన్నారు.

తుపాన్ వల్ల నష్టపోయిన వారికి పరిహారం అందించాలి



ప్రజాశక్తి-కోవూరు : మిచాంగ్ తుపాన్ కారణంగా వరదల్లో నష్టపోయిన రైతులకు, పేదలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని సిపిఎం జిల్లా కమిటీ అధ్యక్షులు శేషయ్య పేర్కొన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాట్లు వేసిన రైతులు ఎకరాకు రూ.10వేలకు పైగా నష్ట పోయారన్నారు. ప్రధానంగా పంట కాలువలు ముందుచూపుతో పూడిక తీయకపోవడం వలన ఈ వర్షంనీరు పారక రైతులు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని తుపాన్ కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని పేద ప్రజలను ఆదుకోవాలన్నారు. అనంతరం తహశీల్దార్ ఎం.పద్మజకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నేతలు ఎస్‌కె.బాబు, సుబ్బారావు, ఖాదర్ బాషా, బుజ్జయ్య, పెద్దబ్బయ్య, అఫ్రోజ్, మస్తాన్, తదితరులున్నారు.

తెలంగాణ మంత్రికి సోము అభినందనలు



ప్రజాశక్తి-ఉదయగిరి

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నికైన సందర్భంగా ఆయనకు శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోము అనిల్‌కుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సోము అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనిల్‌కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రతి ఒక్కరి నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని ప్రజలకు పార్టీకి విధేయులుగా ఉంటూ ఎనలేని సేవలు అందించాలని గుర్తు చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా నాయకుడిగా గుర్తింపు ఉన్న కోమటిరెడ్డికి మంత్రి పదవి దక్కడం శుభ పరిణామమన్నారు. ఇలాంటి నాయకులు సమాజానికి ఎంతో అవసరమని అనిల్‌కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మొదట నుండి కాంగ్రెస్ వాదిగా పార్టీ సిద్ధాంతాలను పునికి పుచ్చుకున్న కోమటిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. వెంకట్‌రెడ్డి అడుగుజాడల్లో నడిచి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు శక్తివంతులు లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటంరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే సిఎం ధ్యేయం

ప్రజాశక్తి-మర్రిపాడు



మాట్లాడుతున్న శ్రీనివాసులనాయుడు

రాష్ట్రంలో పేదల అభివృద్ధే ధ్యేయంగా సిఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలని సాగిస్తున్నా రని కన్వీనర్ సుబ్బిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సింగనపల్లి గ్రామ సచివాలయంలో ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయం పరిధిలో పేదలకు అందిన రూ.21కోట్ల21లక్షల సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్‌ప్లేను ఎంపిడిఒ నాగమణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ 25 సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలను అందించేందుకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. నవరత్నాలు ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు యాదవ్, మండల బూత్‌లెవెల్ మేనేజర్ సచివాలయ కన్వీనర్ రేవూరు వేణుగోపాల్ రెడ్డి, సింగనపల్లి సర్పంచ్ గీత, నాగినేనిగుంట సర్పంచ్ సంతోషమ్మ, నాయకులు రాచాల శ్రీనివాస్ యాదవ్, ఖాన్సావలీ, మీరావలీ, కాసిరెడ్డి, కల్లూరి జనార్దన్ రెడ్డి, చింతగుంట రామకృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, చేజర్ల సతీష్, బాలకృష్ణారెడ్డి, విఆర్ఒ, కార్యదర్శి, వలంటీర్లు పాల్గొన్నారు.

రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని వీవర్స్ కాలనీలో అనధికారికంగా ప్రయివేటు వ్యక్తులు రోడ్డు వేయడంపై ఆత్మకూరు ఆర్‌డిఒ మధులతకు ఎపి కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం నాయకుడు షకూర్ శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన ఆర్‌డిఒ మధులత సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించడంతో తక్షణమే ఇరిగేషన్ అధికారులు వీవర్స్ కాలనీ చేరుకొని రోడ్డు ఎవరు వేశారన్న విషయంపై ఆరా తీశారు. వీవర్స్ కాలనీ వాగు పోరంబోకులో అనధికారికంగా గృహ యజమానులపై భూ అక్రమణ చట్టం పరిధిలో వారిపై కేసులు నమోదు చేసి వాగు పోరంబోకు స్థలాలకు రోడ్డు వేసిన ప్రయివేటు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ మధులతకు విన్నవించారు. ఆమె సానుకూలంగా స్పందించి రోడ్డు వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సీనియర్ సివిల్ జడ్జీ పి.చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీకి వీలు పడే కేసులన్నింటినీ ఈ లోక్‌ఆదాలతో సులువుగా పరిష్కరించుకోచ్చన్నారు. కక్షిదారులు కూడా సహకరించి పెండింగ్ కేసులను పరిష్కరించుకునేందుకు సహకరించాలన్నారు.



మాట్లాడుతున్న ఫోరం సభ్యులు

విద్యార్థులు క్రమశిక్షణగా మెలగాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారనివినియోగదారుల ఫోరం, మండల టీం సభ్యులు పేర్కొన్నారు. మండలంలోని విరువూరు, కొండాయపాలెం, పెద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఆహారపు అలవాట్లపై, శుభ్రతపై, స్త్రీలను గౌరవించడంపై, దిశా చట్టంపై అవగాహన, ప్లాస్టిక్ కవర్లు వాడకం వల్ల వచ్చే అనర్థాలు అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల ఫోరం రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లగాలి వెంకట్ మోహన్, మండల టీం సభ్యులు విద్యార్థులతో నాణ్యతలేని తిను బండారాలను తినకుండా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వినియోగదారుల ఫోరం మండల జనరల్ సెక్రెటరీ పి.మల్లికార్జున, మండల ఈసీ మెంబర్స్ వై.సూర్యనారాయణ, ఎస్.మధు కృష్ణలు పాల్గొన్నారు.

విద్యార్థులకిచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో ఎస్ఎఫ్ఐ పట్టణ మహాసభలు నిర్వహించారు. ముందుగా మున్సిపల్ బస్టాండ్ వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో కలిసి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు భారీ ర్యాలీగా బయల్దేరి చెర్లో రమణారెడ్డి భవన్ సిపిఎం కార్యాలయం వరకు ర్యాలీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు విద్యా దీవెన అందడం లేదని, ఏదేమైనా పూర్తిస్థాయిలో ఎత్తేయడానికి జాయింట్ అకౌంట్‌లో పేరుతో జాయింట్ అకౌంట్ ఉంటేనే విద్యా దీవెన పడుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీని నాలుగు సంవత్సరాలు చేయడం సరికాదని, నాలుగు సంవత్సరాలు డిగ్రీ అమలు చేయడంతో విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో బాలికల గురుకుల పాఠశాలకు ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బిసి బాలుర కళాశాల హాస్టల్‌లో భద్రత లేదని, హాస్టల్లోకి పాములు, పందులు చొర పడుతుండడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, పట్టించుకోవడం లేదని విద్యార్థులు వాపోయారు. విద్యార్థులు ప్రభుత్వ హాస్టలను వారికి మెరుగైన వసతులు కల్పించాలని, వారు డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని, ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. కౌలు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ దేశంలోనే విద్యార్థి సంఘాలలో ఒకటి అని, 1970లో స్థాపించబడిందని, 2012 నాటికి 40లక్షలమంది విద్యార్థులు సభ్యత్వం తీసుకున్నారన్నారు. అయితే విద్యార్థులకు హక్కుల కోసం మెరుగైన వసతులు కల్పించాలని, అనేక పోరాటాలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. అనంతరం 22 మందితో ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా చక్రి, అధ్యక్షుడిగా షేక్ ఖాదర్ బాషా, ఉపాధ్యక్షులు నాని, ప్రతాప్, సహాయ కార్యదర్శిగా బాలాజీ, శ్రీను, భరణి, మిగిలిన వారిని కమిటీ సభ్యులకి ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ, కళాకారుడు గద్దర్ బాబు, పాల్గొన్నారు.


పొబ్బ సాయి విటల్ నియామకం



ప్రజాశక్తి-కావలి : కాపు సంక్షేమ సేన (కె.ఎస్.ఎస్.) జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కావలికి చెందిన పోబ్బా సాయి విటల్ నుశుక్రవారం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సాయి విటల్ మాట్లాడుతూ ఈ పదవిలో తనను నియమించినందుకు కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులుహరి రామజోగయ్యకు, కాపు సంక్షేమ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట సుధామాధవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాపు సంక్షేమ సేన సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తానని హామీనిచ్చారు. కాపుల సంక్షేమం కోసం, హక్కుల కోసం, రాజ్యాధికారంలో వాటా కోసం తన శాయశక్తుల పనిచేస్తానని తెలియజేశారు. కాపు సంక్షేమ సేన రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, కాపు సోదరులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అండగా ఉంటానని హామీనిచ్చారు. పదవి రావడానికి సహకరించిన జిల్లా కాపు సంక్షేమ సేన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



సిపిఎం నాయకుడు మృతి



ప్రజాశక్తి-దగదర్తి : సిపిఎం సీనియర్ నాయకులు మారుబోయిన వెంకటరమణయ్య అనారోగ్యం కారణంగా శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన స్వగ్రామమైన దగదర్తి మండలం నారాయణపురం లోని తన ఇంటికి మృత దేహాన్ని తీసుకొచ్చారు. ఈ మేరకు జిల్లా సిపిఎం కార్యదర్శి మూలం రమేష్, ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నగట్ల వెంకమ్మరాజు, నాయకులు సెక్రటరీ సభ్యులు ఎం.మోహన్ రావు ఆయన మృతదేహానికి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబసభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జక్కా వెంకయ్య ఎంఎల్ఎగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి నడిచారని ఆ సందర్భంలో భూ పోరాటాలు, సాగునీరు, రోడ్లపై పోరాటం చేశారని తెలిపారు. వెంకటరమణయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అంత్యక్రియలు శనివారం 9 గంటలకు సమయంలో నిర్వహిస్తారని కుటుంబసభ్యులు తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్: ఆత్మకూరు పట్టణంలో ఉన్న చెరువు తుపాను వల్ల కూడా అర్ధ భాగం నిండలేదని, ఇది అధికారులు నిర్లక్ష్యమని ఆత్మకూరు రైతులు ఆవేదన చెందుతున్నారని ఎపి రైతుసంఘం నాయకులు లక్కు కృష్ణప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎపి రైతు సంఘం తరపున ఆత్మకూరు చెరువును సందర్శించి, అనంతరం మాట్లాడారు. ఆత్మకూరు చెరువుకు సహజంగా ఉన్న సప్లయి కెనాల్ బొగ్గేరు మాత్రం బ్రహ్మాండంగా పారుదల కొనసాగిందన్నారు. తాత్కాలికంగానైనా రైతు సంఘాలు కమిటీలు వేసుకొని నీటి వ్యవస్థలను రక్షించుకోవాల్సిన పరిస్థితులున్నాయన్నారు. ఇకనైనా అధికారులు పాలక వర్గం పట్టించుకోని రైతుల నష్టపోకుండా చెరువుకు నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

అవినీతిని నిర్మూలించాలి

ప్రజాశక్తి-కావలి : అవినీతి నిరోధక చట్టాలను పటిష్టంగా అమలు చేసి అవినీతిని నిర్మూలించాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాలకొండారెడ్డి తెలిపారు. డిసెంబర్ 9న ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవం స్ఫూర్తితో అవినీతిని నిర్మూలించి స్వచ్ఛమైన పరిపాలన అధిరోహించడానికి అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు.

సాగునీరందేలా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : సోమశిల జలాశయం నుండి కావలి కాలువ కింద సాగు చేసుకునే రైతులకు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమశిల ప్రాజెక్ట్ జలాశయంలోని నీటి విడుదలపై ఏ ప్రాంతంలో వారికి ఎంత విడుదల చేయాలన్న అంశంపై సోమశిల ప్రాజెక్ట్ ఇంజనీర్లతో ఎంఎల్ఎ తన నివాసంలో శుక్రవారం మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు కావలి కాలువ కింద సాగు చేస్తున్న రైతులకు నీరుని అందించేందుకు సోమశిల ప్రాజెక్టు ఇంజనీర్లతో సమావేశాన్ని నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

సలహాలు తప్పనిసరిగా పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రస్తుతం మండలంలో వ్యవసాయం సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు తప్పక పాటించాలని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్.హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆర్‌బికెలో శుక్రవారం మండలస్థాయి వ్యవసాయ మండలి సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, వ్యవసాయాధికారిణి ఇందిరావతి సూచనలు చేశారు.

క్రీడా పరికరాలు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి సంబంధించి చేజర్ల మండలానికి మంజూరైన క్రీడా పరికరాలను ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్‌కె కరిముల్లా, ఎపిఎం సుజీవన, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ బషీర్, వైసిపి నాయకులు మాలపాటి పెంచలరెడ్డి, ఆనంద్ రెడ్డి, రసూల్, బాలయ్య, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పీరాకుమార్‌కి డాక్టరేట్ ప్రదానం



కావలి-కావలి : ఎస్‌కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గూడూరులో అర్థశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న పీరా కుమార్‌కు విక్రమ సింహపురి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఆయన "వృద్ధి, అస్థిరత, సరఫరా ప్రతి స్పందనలు (ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన పంటలపై అధ్యయనం)" అనే అంశంపై చేసిన పరిశోధనకు అర్థశాస్త్రంలో డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. సీనియర్ ప్రొఫెసర్ ఎన్.ఆర్.వి. రమణారెడ్డి మార్గదర్శకత్వంలో పీరా కుమార్ పరిశోధన చేసి విశ్వవిద్యాలయానికి సిద్ధాంతం సమర్పించారు. పీరా కుమార్ గతంలో వ్యవసాయాన్ని ప్రోత్సహించే వివిధ దూరదర్శన్ సప్తగిరి ఛానల్‌లో ప్రసారమైన టెలి ఫిల్మ్ లలో (కరువు సీమలో కాంతి రేఖలు, నవోదయం. మొదలైనవి) కథానాయకుడిగా కూడా నటించి ఉండడం విశేషం. మార్గదిశానిర్దేశం చేసిన గైడ్ సీనియర్ ప్రొఫెసర్ ఎన్.ఆర్.వి.రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజాశ్రేయస్సే ప్రభుత్వాల లక్ష్యం

ప్రజాశక్తి-జలదంకి



అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసమే ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం సమన్వయంగా పని చేస్తున్నాయని మండల వైసిపి కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి పేర్కొన్నారు. అన్నవరం, గట్టుపల్లి సచివాలయాల ప్రాంగణాలలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. అన్నవరం స్థానిక సర్పంచ్ గుమ్మిడి మార్తమ్మ, గట్టుపల్లి సర్పంచ్ కాకాని ప్రశాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలలో పాలవల్లి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రధాని నరేంద్ర మోడీలు మహిళలకు, రైతులకు, పేదలకు పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా శ్రీ మాలకొండ స్వామి ఇండేన్ గ్యాస్ అధినేత సూచనలతో మేనేజర్ రిషి అర్హులైన వారికి ఉచిత గ్యాస్ కనెక్షన్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి సింగయ్య, గట్టుపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమ్రిన్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం రామకృష్ణ, ఎపిజిబి మేనేజర్లు జి చైతన్య, వి మధుసూదన్, వడ్డే శ్రీనాథ్ రెడ్డి, హౌసింగ్ ఏఈ ప్రసాద్, పిఆర్ఎఇవై వాణి, ఎపిఎం శ్రీధర్ రావు, వ్యవసాయ అధికారిణి శైలజ, ఎపి శ్యామల పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని కృష్ణాపురం గ్రామంలో అసైన్డ్‌మెంట్ భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా కృష్ణాపురం, ముదివర్తిపాలెం, మైపాడు గ్రామాల రైతులకు పట్టాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసైన్డ్‌మెంట్ భూములకు పట్టాలందించిన ఒకేఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మండలంలో 107మంది రైతులకు పట్టాలను అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కృష్ణాపురం అభివృద్ధిలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి కృషి వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్, తహశీల్దార్ సుబ్బయ్య, ఎంపిడిఒ నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిబ్బంది రక్తదానం

ప్రజాశక్తి-కావలి : కార్పొరేట్ సామాజిక బాధ్యత సేవా కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం దేశ వ్యాప్తంగా తమ బ్యాంకు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి కావలి శాఖ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం స్థానిక తుమ్మలపెంట రోడ్డులోని బ్యాంకులో 21మందితో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారి సుమంత్, రెడ్‌క్రాస్ ప్రతినిధులు గంధం ప్రసన్నాంజనేయులు, మంగళగిరి వేణుగోపాలరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

In The Court of The Senior Civil Judge Kandukur
I.A.No.637/2021
I.A.No.1571/2015
O.S.No.115/2009

Amaraneni Venkateswarlu - Petitioner / Plaintiff
Vs
Amaraneni Venkaiah (Died) & Others - Respondents / Defendants

To,
R10 : **Amaraneni Nannamma,**
D/o Late **Venkaiah,** R/o Atmakur Village, Ulavapadu Mandal, SPSR Nellore District.

Notice

పై నంబరు పిటీషనర్ / దావాలో మీరు కోర్టు నోటీసు తీసుకోని కారణంగా పై కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌కి ఆర్డరు వేసియున్నారు. మీకు పిటిషన్ / దావా నోటీసు నిమిత్తం **తే14-12-2023దికి** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు పై కోర్టు ఎదుట **ఉదయం గం॥ 10-30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
కె.విజయకుమారి
అడ్వకేట్, కందుకూరు
సెల్: **96403 06237**